1.7.1994 శుక్రవారం, 12 పేజీలు, సంపుటి: 65, సంచిక: 26, విడిప్రతి: రు. 2.00 లు

Phone : 27354 Regd. No. HNL. 18

# జమీన్‌రైతు

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు జీవ ప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి.

శుభాకాంక్షలు
నెల్లూరు డోలేంద్రప్రసాద్
గారి సారథ్యంలో ప్రారంభింపబడిన
స్టాండర్డ్ హేచరీస్
దినదిన ప్రవర్ధమానం కావాలని ఆకాంక్షిస్తూ
రొటేరియన్ డి.సి. హరిబాబు
నెల్లూరు. ఫోన్: 28359

### ముఖ్యమంత్రి పంతం వీడడం లేదు!

# రాజీ జాంతా నై - పోరాటానికే సై!

ఉప ముఖ్యమంత్రిని నియమించి ప్రధాని పివి నరసింహారావు మెప్పు పొందడంలో ముఖ్యమంత్రి శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డి సఫలీకృతులయ్యారు. అయితే రాష్ట్ర కాంగ్రెస్ లోని వివిధ గ్రూపులను కలుపుకొని కలసి కట్టుగా పనిచేయాలన్న ప్రధాని కోరికను మాత్రం ముఖ్యమంత్రి మన్నించేటట్లు కనబడడం లేదు. తన ప్రత్యర్థుల్ని చీల్చి చెండాడ డానికే ముఖ్యమంత్రి కంకణం కట్టుకున్నట్లు కనబడుతోంది. డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డిపై ప్రధానికి ఫిర్యాదు చేయడానికి తన మద్దతు దారులైన డాక్టర్ ఎమ్‌వి మైసూరా రెడ్డి, దివాకర్ రెడ్డి నాయకత్వంలో రెండు బృందాలను ఢిల్లీ కి పంపించారు. ఈ బృందాలు ప్రధానిని కలుసుకొని వైఎస్ క్రమశిక్షణ ఉల్లంఘిస్తున్నారని, ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వైఎస్ చర్యలవల్ల పార్టీకి నష్టం కలుగుతోందని ఈ బృందాలు ఫిర్యాదు చేశాయి. పార్టీ శ్రేయస్సు దృష్ట్యా వైఎస్‌పై వెంటనే తగు చర్య తీసుకోవాలని కూడా వీరు ప్రధానికి విజ్ఞప్తి చేశారు. దీనితో ప్రధాని సందిగ్ధంలో పడ్డారు. రాష్ట్రంలో ఉప ముఖ్యమంత్రి పదవిని కల్పించిన వెంటనే ముఖ్యమంత్రి తన ప్రత్యర్థులపై 'దాడి చేయించడం కోత పుండు' సామెతలా వుందని ప్రధాని అభిప్రాయ పడుతున్నారట.

ఇలా వుండగా మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధనరెడ్డి తో కూడా ముఖ్యమంత్రి తెగేదాక లాగే ధోరణిలో వ్యవహరిస్తున్నారు. కొంత కాలంగా ఎడమొగం పెడమొగం గా వుంటున్న వీరిద్దరూ ఆదివారం నాటి ఉదయం ఒక పెళ్లిలో యాదృచ్ఛికంగా కలుసు కున్నారు. వధూవరుల్ని ఆశీర్వదించటానికి వేదిక ఎక్కిన ముఖ్యమంత్రి క్రిందకు దిగేటప్పుడు మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి భుజాల్ని ఆసరా చేసుకొని దిగారట. ఎలాగు మీద చేయి వేశారు కాబట్టి మాట్లాడకపోతే బాగోదనుకున్నాడో ఏమో, "ఏమిటి హైదరాబాదులోనే వున్నారా? ఊర్లో లేవని చెప్పారే!" అంటూ ముఖ్యమంత్రిని పలకరించాడట. ఆ దృశ్యం చూసిన వాళ్లు మాత్రం "ఏమిటి రాజకీయం" అనుకున్నారు. అదే రోజు సాయంత్రం తిరిగి దివాకరరెడ్డి కూతురు తాంబూలం కార్యక్రమంలో ఇద్దరు ఎదురెదురయ్యారు. అయితే ఉదయం పూట జరిగిన పలకరింపులు ఈసారి జరగలేదు సరికదా! ఎడమొగం పెడమొగం - పరా మామూలే అదే

కొరవ 8 వ పేజీకి



కలయా? నిజమా?
నిజంగా కలేసునా!

# చంద్రబాబునూ వెళ్ళగొడ్తారా?

తెలుగు దేశం పార్టీ నుంచి రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి ఉద్వాసన తర్వాత ఇప్పుడు

> **అన్న చెవిలో వదిన ఏమి వూదిందో, అల్లుడి పేరు చెప్తే మండి పడ్తున్నాడు రామారావు!**

చంద్రబాబు నాయుడిపై ఆయన ప్రత్యర్థులు కన్నేశారు. ఎన్టీఆర్ పెద్దల్లుడు డాక్టర్ వెంకటేశ్వరరావు ఆయన మద్దతుదారులైన గాలి ముద్దుకృష్ణమ నాయుడు, కళా వెంకట్రావు, పి. ఇంద్రారెడ్డి ప్రభృతులు చంద్రబాబు నాయుడ్ని పార్టీ నుంచి వెళ్లగొట్టే కార్యక్రమంలో నిమగ్నమై వున్నారు. ఇందుకు లక్ష్మీపార్వతి అండదండలు కూడా వున్నాయి. వెంకటేశ్వర రావుకు, లక్ష్మీ పార్వతికి మధ్య ఇటీవలి వరకు ఉప్పు-నిప్పులా వుండేది. అయితే లక్ష్మీపార్వతి శిబిరంలో కొత్తగా స్థానం సంపాదించిన మాజీ మంత్రి గాలి ముద్దుకృష్ణమ నాయుడు జిల్లాలో తన ప్రత్యర్థి అయిన చంద్రబాబును దెబ్బ తీసేందుకు పెద్దల్లుడికి, లక్ష్మీపార్వతికి మధ్య సత్సంబంధాలను నెలకొల్పాడు. ఇప్పుడి కత్పువు చంద్రబాబును పార్టీ నుంచి దూరం చేసేందుకు వీరుభయులూ కలిసి పనిచేస్తున్నారు. రేణుక విషయంలో కూడా చంద్రబాబు వెనక్కు తగ్గాల్సి రావటంలో వీరి పాత్రే ఎక్కువ. రేణుకను పార్టీ నుంచి దూరం చేయవద్దని చంద్రబాబు నయాన, భయాన రామారావును మెప్పించాలని చేసిన ప్రయత్నాలు ఫలించక పోవటానికి లక్ష్మీ పార్వతి, వెంకటేశ్వరరావు వేసిన అడ్డు చక్రాలే కారణమట. దానితో చంద్రబాబు 'అలిగి బెంగుళూరు వెళ్లిపోవటం, రేణుకను పార్టీ నుంచి వెలివేయటం' జరిగాయి. అసలు రేణుకను వెచ్చగొట్ట, ఈ రభస అంతా చంద్రబాబు నాయుడే చేయిస్తున్నా డని ఎన్టీఆర్‌కు నూరిపోశారు. కర్నూలు ఎన్నికలలో అంతా తానే చేసినట్లు చంద్రబాబు ఫోజు పెడ్తున్నాడని కూడా వీరు ఎన్టీఆర్‌కు ఫిర్యాదు చేశారు. సహజంగానే 'అహంభావి' అయిన ఎన్టీఆర్‌ను ఈ మాటలు రెచ్చగొట్టినట్లుంది. ఇప్పుడు చంద్రబాబంటే కళ్లు ఎర్ర జేస్తున్నాడు.

ఉద్వాసన తర్వాత ఎన్టీఆర్‌ను ఊతికి ఆరేయాలని రేణుక నిర్ణయించు కోవడం వెనక కూడా చంద్రబాబు నాయుడి పాత్ర వుందని ఎన్టీఆర్

కొరవ 8 వ పేజీలో

అన్ని స్కూళ్ల యూనిఫారాలకు విచ్చేయండి
విమల్ జంక్షన్
కాపువీధి, నెల్లూరు. ఫోన్:25420
Dealers: Benny, Raymonds

Best Wishes to
M/s. Sterling Holiday Financial Services Ltd.,
'Kamamuttu Centre' 7th Floor, 498 Anna Salai, MADRAS - 600 035.
On the eve of extending its Branch to TIRUPATTUR, North Arcot Dist. Tamilnadu. ON 30.6.94
A.H. KISHORE - NELLORE



ప్రధాని పివి జన్మదినోత్సవం సందర్భంగా ఖరీదైన మెమెంటోతో శుభాకాంక్షలు చెప్తున్న ఇఫ్కో ఛైర్మన్ పెళ్ళకూరు రామచంద్రా రెడ్డి
(మెమెంటో వెనుక నిక్కి చూస్తున్నారు జాగ్రత్తగా గమనించండి. పాపం పొట్టి వారు కదా!)

# హత్యలు చేసే వారికి గౌరవం-మన సామాజిక దౌర్భాగ్యం!

నెల్లూరు పట్టణంలోని వి.ఆర్. కళాశాల మైదానంలో జూన్ 15 తేదీ నుండి 24 తేది వరకు జరిగిన 118 వ జ్ఞాన యజ్ఞ కార్యక్రమం జయప్రద మయ్యింది. పదిరోజుల పాటు జరిగిన ధార్మిక సభలకు వేలాది మంది ప్రజలు హాజరయ్యారు. శ్రీ మద్భాగవతం మీద చైతన్యానంద స్వాముల వారు ప్రతిరోజూ ఆసక్తిదాయక ప్రసంగాలు చేశారు. 24 తేది స్వామివారి భక్తులు ఆయనకు కనక పుష్పాభిషేక సన్మాన మొనరించారు. చివరి రోజు చైతన్యానంద స్వాములవారు మాట్లాడుతూ ధర్మబద్ధమైన రీతిలో భారత దేశం లేదు. పాలకులు దేశాన్ని బాగుచేయక పోవడం వల్ల హత్యలు, హింస, పెచ్చు పెరిగి పోయాయి. స్వాతంత్ర్యం సిద్ధించి 46 ఏళ్లయినా పాలకులు దేశాన్ని అభివృద్ధి పథాన నడిపించ లేక పోయారన్నారాయన. సమాజాన్ని జ్ఞానోపదేశాల వల్ల మలుపు తిప్పవచ్చు. అందువల్లే 27 ఏళ్లుగా సనాతన ధర్మాన్ని ప్రజలకు తెలియ జేస్తున్నాను. దేశంలో హత్యలు చేసేవారు 5 శాతం మంది వుంటే చేయలేనివారు 95 శాతం మంది వున్నారు. కాని హత్యలు చేసే వాడినే సమాజం గౌరవించడం దేశ దౌర్భాగ్యమన్నారు. నేడున్న మహర్షుల సమితి, హర్ష సంస్కృతిని సనాతన ధర్మం ద్వారా కాపాడాలన్నారు. సమావేశాలు జరిగిన ప్రతిరోజూ ప్రశాంతంగా మాట్లాడిన స్వాములవారు చివరిరోజు సమాజం నేడున్న స్థితిపై ఆవేదన చెందుతూ ఆవేశ పడ్డారు. జ్ఞాన యజ్ఞ ఆహ్వాన కమిటీకి శ్రీ ఆనపల్లి అశోక్ కుమార్ రెడ్డి అధ్యక్షుడు.

**నెల్లూరు సంగతులు**

**సుందర చైతన్యానంద స్వామి ఆవేదన**

## స్టేట్ బ్యాంక్ సమాజసేవ

సమాజ సేవ బ్యాంకింగ్ వ్యవస్థలో భాగమంటూ స్టేట్ బ్యాంక్ ఫత్తేఖాన్ పేట శాఖ వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతున్నది. 27తేది 'హెలెన్ కెల్లర్' జన్మదినాన్ని పురస్కరించుకొని కోడూరు గ్రామంలో క్రైస్తవ మిషనరీలచే నడుప బడుతున్న మూగ, చెవిటి విద్యార్థుల పాఠశాలలోని పిల్లలకు పండ్లు, మిఠాయిలు పంచి పెట్టారు. మార్చి నెలలో మూలపేట గిరిజన కాలనీ వాసులకోసం వైద్యశిబిరాన్ని నిర్వహించి మందులు ఉచితంగా పంపిణీ చేసినట్లు బ్రాంచి మేనేజర్ ఎం. కళ్యాణ సుందరం చెప్పారు.

## ఆర్టీసికి రోజుకు 16లక్షల ఆదాయం

నెల్లూరు ఆర్టీసి జోన్ ఏర్పడ్డాక రీజియన్‌కు క్రొత్తగా వచ్చిన మేనేజర్ శ్రీ ఎంవి నాగవేంద్రరావు 27తేది

కొరవ 10వ పేజీలో

## సణుగుడు — దేవేంద్ర

### * యానాదిరెడ్డి గారు అదృశ్యం?
### * తస్లీమాకు ధైర్యం చెబ్దాం?

మంత్రి శ్రీ కలికి యానాది రెడ్డి గారు మొన్నటి వారంలో పున్నట్లుండి హైదరాబాదు నుంచి అదృశ్యమై పోయారు. దేముళ్ల మంత్రి కదా, ఏ దేముడో కలలోకి వచ్చి మంత్రమో వూది వుంటాడు లిమ్మని సిబ్బంది కూడా కంగారు పడలేదు; తీరా విచారిస్తే మద్రాసు మకాం అని తేలింది. పాత 'ప్రదేశాలలో' పాత మిత్రులతో తనకున్న పాత 'కళాప్రావీణ్యతను' ప్రదర్శిస్తూ లోకం మర్చి పోయి తన్మయత్వంలో వుండి పోయారట. ఎన్నేళ్ల వ్యాపకమో, చేతులు దురద పెట్టి వుంటాయి. తిరిగే కాలు, తిట్టే నోరు, త్రిప్పే చేతులు; ఎంత మంత్రిత్వ సింహాసనంలో కూర్చొబెడితే మాత్రం వెనుకటి గుణం మానడమంటే మాటలా? ఆ మాత్రం అర్థం చేసుకో గలం లెండి, మంత్రి గారూ!

* * *

ఒక్క ఆడ కూతురు మీద, యావత్ పాకిస్తాన్ మత ముష్కర మూక కత్తులు దూస్తున్నది; కన్పిస్తే పీక పిసికి చంపేస్తామని హుంకరిస్తున్నది. ఇంత పెద్ద నాగరిక ప్రపంచం ఆ మూకను గద్దించ లేక పోవడం అనాగరికం!

తస్లీమా నస్రీన్ చేసిన నేరం ఏమిటి? మతం పేరుతో మహిళలను బానిసల కంటే హీనంగా చూడడం తప్పు అనడమే! విశ్వమంతా ఆధునికంగా పురోగమించిన తర్వాత కూడా మత గ్రంథం పేరు చెప్పి ఆడపడుచులను కాలి క్రింద అదిమి పెట్టడం ఆప లేకుంటే, ఆ మత గ్రంథాన్నే సవరించడం అవసరమని నిర్భయంగా చెప్పడమే ఆమె చేసిన పాపం. ఆమెను చంపితే లక్ష టాకాల బహుమతి నిస్తామని ఛాందస వాదులు ప్రకటించారు; కన్పిస్తే మసి చేసేస్తామని రౌడీలు వెంటాడు తున్నారు; కోర్టులో ఉత్తుత్తి కేసులు వేసి సంకెళ్లు వేయడానికి పోలీసు వెటాడుతూంది. వీధిలో పిచ్చికుక్కను తరిమి తరిమి కొట్టడంలో ఆనంద మనుభవించినట్లు, తస్లీమా నస్రీన్‌ను వెతికి వెతికి మానసిక చిత్రహింస పెట్టడంలో వికటానంద పడుతున్నారు మత ముష్కరులు.

మనసుకు తోచిన అభిప్రాయం బయటకు చెప్పినందుకే మరణ శిక్ష విధించే ఆటవిక సంస్కృతి- బంగ్లాదేశ్‌లో అయితే మాత్రం - రాజ్యం చేయడం గర్హనీయం. ఆమె

కొరవ 7వ పేజీలో

PHILIPS ఫిలిప్స్ గృహోపకరణములు



ఐరన్‌లు హెయిర్ డ్రైయర్‌లు జ్యూసర్‌లు

ఆథరైజ్డ్ డీలర్: ఫోన్: 23446

SS పాయింట్

ట్రంకురోడ్ హోటల్ రమూజిమా ఎదుట నెల్లూరు-1

భారత ప్రభుత్వము కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖ

**టెలికమ్యూనికేషన్ విభాగము**

టెలికం జిల్లా ఇంజనీరు వారి కార్యాలయము
నెల్లూరు - 524 005.

**Letter No. B1/Genl. / Corres/1/dated 23.6.94**

నెల్లూరు జిల్లాలోని కోవూరు, నవాబుపేట (నెల్లూరు) ఇండస్ట్రియల్ ఎస్టేట్ (నెల్లూరు) లలో కొత్తగా ఎలక్ట్రానిక్ ఎక్చేంజిలు ప్రారంభించుటకు అన్ని వసతులు టాయిలెట్స్, సైకిల్ షెడ్ కలిగిన భవనములు కావలెను.

ఆసక్తి గల భవన స్వంతదారులు సీల్డు కవరులో తమ భవనం బాడుగను ఏ ప్రాంతములో వుండేది ఇతర షరతులు కూడా తెలుపుచూ ఈ క్రింది సంతకం దారునకు 8.7.1994 తేదిలోగా చేరునట్లు పంపవలెను.

భవనము షుమారుగా క్రింద తెలుపబడిన ప్లింత్ ఏరియా కలిగి వుండవలెను.

512 ఎలక్ట్రానిక్ ఎక్చేంజి - కోవూరు - 150 చదరపు మీటర్లు
2000 లైన్ల ఎలక్ట్రానిక్ ఎక్చేంజి - ఇండస్ట్రియల్ ఎస్టేట్ - నెల్లూరు -4. - 300 చ.మీ.
1000 లైన్ల ఎలక్ట్రానిక్ ఎక్చేంజి - నవాబుపేట, నెల్లూరు - 2. - 200 చదరపు మీటర్లు
మీ ఆఫర్ తోటి బిల్డింగు ప్లానును కూడా జతచేసి పంపవలెను.

జి. వెంకటయ్య, డిస్ట్రిక్ట్ ఇంజనీరు, నెల్లూరు.

*Receive our happiest Greetings*

**M/s. Sterling Holiday Financial Services Ltd.,**

'Kamamuttu Centre' 7th Floor, 498 Anna Salai, MADRAS - 600 035.

**at its branch opened on 30.6.94**
**at TIRUPATTUR, N.A. Dist, Tamilnadu**

**V. KOTA REDDY - V. PRABHAKAR REDDY**

**LAKSHMI ASSOCIATES - NELLORE**

# శివారెడ్డి పద్యాలు

### కోనేరు రంగారావు

ఏ నేమి ఫలము, ముక్కలము
కోనేరువముఖ్యమంత్రి కొల్వులో జేరా
వీరాడు కాంగ్రెసుకు
పోనుపోనుఘనతపెరిగి పోతూ వుంది!

### ఓట్లుకొరకుగాదుసీట్లు కొరకు

కోట్లు కోట్లు ధనము క్రుమ్మరిస్తుంటారు
ఓట్లు కొరకు గాదు సీట్లు కొరకు
కాణి దబ్బులిచ్చి కవిని సన్మానిస్తె
ఏమి బోర్డి ఖర్చు ఎంతొర్డి!

### కల్లుపోరలు

కాలు చెయ్యి పోతె కదిలాడగావచ్చు
పూడిపోతె పళ్లు పీడబోయె
దాడిచెప్పుదించె బ్రతికొచ్చుకొన్నొళ్లు
కల్లు బోతె యింక ఖాళి లైఫు!

### నిర్యాణము (లేగుంటపాడు)

మామ దేవిరెడ్డి మరణిస్తె అల్లుళ్లు
విందు భోజనాలు నందులిడు
తుక్కుతుక్కు పదలు, లొక్కల జాంగ్రీలు
కవిని బోల లైము కలసి రాల

## చంద్రబాబు

మొదటి పేజీ కొరవ

అనుమానిస్తున్నారు. అందుకే సాధ్యమైనంత వరకు చంద్రబాబు నాయుడి తోక కత్తిరింపు వాతావరణం కల్పిస్తున్నారు. చంద్రబాబు సిఫార్సు చేసే అభ్యర్థులకు పార్టీ టిక్కెట్లు ఇవ్వ కూడదని ఎన్టీఆర్ ఇప్పటికే నిర్ణయానికి వచ్చారట. పార్టీలో కూడా చంద్రబాబు నాయుడి మనుషుల్ని వెంటాడి వేధిస్తున్నారు. ఎన్నికలకు ముందు పార్టీ నుంచి బయట పడితే ఉపయోగం లేదని భావించి "బాబు" ఆ అవమానాల్ని సహిస్తున్నారు. లక్ష్మీపార్వతి కూడా మునుపటి లా కాకుండా ఇప్పుడు స్వతంత్రంగా వ్యవహరిస్తోంది. పార్టీలో నిలదొక్కుకోవడానికి ఆమె చంద్రబాబు ప్రత్యర్థుల్ని దువ్వుతోంది. తనకు పదవి ఇవ్వాలంటే ఎవర్నో (చంద్రబాబు) అడగాల్సిన అవసరం ఎన్టీఆర్‌కు లేదని ఆమె చెబుతోంది. ఎన్టీఆర్ కూడా లక్ష్మీపార్వతిని వెనకేసుకు వస్తున్నాడు. తన సహధర్మచారిణి కాబట్టి ఆమెతో మంచీ చెడు మట్లాడుకోవటంలో తప్పులేదని ఎన్టీఆర్ ప్రకటించాడు. దానితో ఇప్పుడు లక్ష్మీపార్వతి 'బిజీ' అయింది. చంద్రబాబు మాత్రం అంటీ అంటనట్లు వ్యవహరిస్తున్నాడు. తెలుగు దేశంలోని లుక లుకలు కాంగ్రెస్ వారికి యమ ఆనందం కలిగిస్తున్నా వాటిని రాజకీయంగా కాంగ్రెస్ అనుకూలంగా మలుచుకునే ప్రయత్నం జరగడంలేదు. ముఖ్యమంత్రి వీటన్నింటినీ మౌన ప్రేక్షకుడిలా చూస్తున్నాడే తప్ప వాటిని ఆధారం చేసుకొని తెలుగు దేశాన్ని దెబ్బతీసే ప్రయత్నం ఏదీ చేస్తున్నట్లు లేదు.

## రాజీ జాంతానై

మొదటి పేజీ కొరవ

రోజ రాత్రి ముఖ్యమంత్రి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రుల నియామకాలు చేశాడు. అందులో నేదురుమల్లి సన్నిహితుడైన మన జిల్లా మంత్రి పనల పెంచలయ్య పేరులేదు. సీనియర్, క్యాబినెట్ మంత్రిని ప్రక్కన బెట్ట స్టేట్ మంత్రుల్ని, అనుభవం లేని వారిని ముఖ్యమంత్రి నియమించారు. దీన్నిబట్టి నేదురుమల్లి వారితో ముఖ్యమంత్రి కావాలనే 'ఢీ' కొంటున్నట్లు అర్థమవుతోంది.

విదేశీ పర్యటన వాయిదా!?

ముఖ్యమంత్రి విదేశీ పర్యటనను వాయిదా వేసుకున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ గొడవలు దృష్ట్యా పార్టీ కుర్చీ వదలి విదేశాలకు వెళ్లొద్దని ముఖ్యమంత్రి సన్నిహితులు సలహా ఇచ్చారట. ఎన్నికలు ముంచుకొస్తున్న తరుణంలో ముఖ్యమంత్రి కుర్చీని ఖాళీగా పెట్టినట్లవుతుంది అధిష్టానం కూడా అవకాశం కోసం ఎదురు చూస్తోంది. అప్పుడు ఆప ముఖ్యమంత్రి కూడా అందుబాటులో వున్నారు కాబట్టి మరింత ప్రమాదకరమని కొంత సన్నిహితులు నచ్చ జెప్పారట. దానితో విదేశీ పర్యటనకు ముఖ్యమంత్రి 'నో' అన్నారట.

## జస్టిస్ అన్సారీ

12 వ పేజీ కొరవ

మద్రాసుకు వెళ్లగానే పంపిస్తానని సుప్రీం కోర్టు న్యాయమూర్తి వాగ్దానం చేస్తూ, ఇది ఎన్నికల వాగ్దానం కాదు అని చమత్కరించారు. హైకోర్టు న్యాయమూర్తి కూడా తన వంతు చేయూతగా 1,116 రూపాయల విరాళం ప్రకటించగా అంతకు ముందే పదివేల రూపాయల విరాళం ఇచ్చివుండిన ఎమ్మెల్యే జెకె రెడ్డి మరో పదివేల అదనపు విరాళం అందిస్తానన్నారు.

అతిథిగా విచ్చేసిన ఇండియన్ బ్యాంక్ ఛైర్మన్ శ్రీ ఎం గోపాల కృష్ణన్ మరో పదివేల రూపాయలు ప్రకటించారు. మాజీ ఎమ్మెల్యే గౌస్ మొహియుద్దీన్, హాజీహైదర్, ముతహార్, సిసి సుబ్బరాయులుశెట్టి, వామ్మన సుబ్రహ్మణ్యం, తలా వెయ్యినూటపదహార్లు విరాళాలుగా ఇవ్వను ముందు కొచ్చారు.

జస్టిస్ అన్సారీ అల్లుడు హుసేన్, శ్రీమతి ఫరీదా, న్యాయవాది వి. అనంతరామయ్య సభలో మాట్లాడారు. మునిసిపల్ కమీషనర్ కెప్టెన్ డివిరెడ్డి చివరన వందనాలు చెప్పారు.

## జిల్లావార్తలు

( 5 పేజి కొరవ )

డబ్బాలు, సారా చుక్కలు లేకపోవడం వల్ల జనం పల్చ పడ్డారు. చుట్టు పక్క గ్రామాల జనాభా కూడా అంతంత మాత్రంగానే వచ్చారు. గజ వాహన వుత్సవాన్ని డాక్టర్ వెంకయ్య నేతృత్వంలో 24, 25 తేదీలలో ఘనంగా జరిపారు. మందు గుండు సామాగ్రి శబ్దానికి చెవుల తుప్పు వదలి పోయింది.

## మారింది తరం!

-కూరపాటి వెంకటేశ్వర్లు

నాడు
నువ్వేది చెపట్టినా
జనం నడిచింది నీవెంట
సముద్రంలా-
నువ్వేది తలపెట్టినా
దేశ స్వాతంత్ర్యం
ప్రజాసంక్షేమం
నిర్థేయం-
నాటి
త్యాగశీలత
నిస్వార్థత
సమైక్యత
నేడు
కలికానికి లేవు-
ఆ రోజులికరావు-
సంచి నింపేవాడే కాని
మంచి చేసేవాడెవడు?
ఎవడెమిచేసినా
స్వార్థం!
ధనదాహం-
పదవీవ్యామోహం!
బాపూజీ!
ఈనాడు
మరల జన్మెత్తి
నువ్వుదిగివచ్చినా
నిన్ను గుర్తు పట్టరు
నీమాట వెవిన పెట్టరు
దేశం చెదలెట్టి పోయింది
మారింది తరం
మరమ్మత్తు చెయదం
కాదు నీతరం

## దేవళ్ల దశరథరామరెడ్డికి సన్మానం

దేవళ్ల దశరథరామరెడ్డిని మర్రిపాడు వి.ఎ.ఒ.లు 27 తేది ఘనంగా సన్మానించారు. దశరథరామరెడ్డి వి.ఎ.ఓ.ల జీతాల పెంపుదల విషయమై ప్రభుత్వాన్ని ఒప్పించి విజయం సాధించిన వైనాన్ని పలువురు వక్తలు కొనియాడారు. సంఘ జిల్లా కార్యదర్శి సి.హెచ్. దశరథ రామరెడ్డి, ఎమ్మార్వో సుల్తాన్ వేదిక పై ఆశీనులయ్యారు. ఇంకా పరిష్కారం కాకుండా మిగిలిన వున్న సమస్యల చిట్టాను మండల విఎఓల సంఘ అధ్యక్షులు ఎ. చిన్నారెడ్డి జ్ఞప్తికి తెచ్చి వందనాలు చెప్పారు.

## నెల్లూరు బజారు

మొలగొలుకులు

| | |
|---|---|
| 9672 | 3,500/- |
| 9674 | 3,800/- |
| బి.ఆర్. 20 | 3,100/- |
| సన్నాలు (కొత్తవి) | 2,800/- |
| 5656 | 3,100/- |
| బియ్యం బస్తా (70 కేజీలు) | 520/- |
| బంగారు సవర (8గ్రా) | 3,480/- |
| వెండి (10 గ్రా) | 73/- |

## నీటి మట్టం

| | |
|---|---|
| కలిగిరి రిజర్వాయరు | 15.6 అ |
| సర్వేపల్లి రిజర్వాయరు | 7.2 అ |
| నెల్లూరు చెరువు | 12.9 అ |

ఫోన్ : 27354
జమీన్‌రైతు
సంవత్సర చందా రూ. 100/-
అర్థసంవత్సర చందా రూ.50/-
విడిప్రతి రూ. 2-00 లు

## పంచాంగం

### పునర్వసు కార్తె

6 తేది బుధవారం పునర్వసు కార్తె ప్రారంభం.

### జూలై తిథులు


జ్యేష్ట బహుళ

| | | |
|---|---|---|
| తే 2 | శని నవమి | సా.గ. 4.58 వ |
| తే 3 | ఆది దశమి | రా.గ. 6.53 వ |
| తే 4 | సోమ ఏకాదశి | రా.గ. 8.53 వ |
| తే 5 | మంగళ ద్వాదశి | రా.గ. 10.49 వ |
| తే 6 | బుధ త్రయోదశి | రా.గ. 12.25 వ |
| తే 7 | గురు చతుర్దశి | రా.గ. 1.43 వ |
| తే 8. | శుక్ర అమావాస్య | రా.గ. 2.38 వ |

స్వయంపాకుల శ్రీనివాసులు, ఎం.ఎ.

స్కూల్ బ్యాగ్ వుచితం
మా విజయ స్పెషల్ & డీలక్స్ వక్కపొడి 1 కిలో కొన్నవారికి స్కూలు బ్యాగ్ ఉచితంగా ఇవ్వబడును.
విజయ వక్కపొడి
ట్రంకురోడ్, నెల్లూరు. ఫోన్: 23372

పశువుల మందులు
అన్ని ప్రముఖ కంపెనీల పశువుల మందులు మా వద్ద లభించును
వివేకా మెడికల్స్
16/1295/3, పొగతోట, నెల్లూరు
ఫోన్: 27691



# ధనార్జనే రాజకీయమౌతూంది!

-జస్టిస్ ఎంఎస్ రావు

# ధనవంతులకే రాజకీయావకాశం

- ఎమ్మెల్యే జకె రెడ్డి

జస్టిస్ అన్సారీ స్మారక గ్రంథాలయంలో పిల్లల విభాగాన్ని సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ ఎస్. మోహన్ ప్రారంభించారు. బారకాసులోని మహబూబ్‌ఖాన్ పార్కులో గత సంవత్సరమే ప్రారంభమైన లైబ్రరీ ఇది. కాశ్మీర్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా, జాతీయ మైనారిటీస్ కమీషన్ ఛైర్మన్‌గా ఎంతో వున్నతి కెదిగి, కీర్తి ప్రఖ్యాతులు సంపాదించిన నెల్లూరీయుడు స్వర్గీయ మహమ్మద్ రఫీయుద్దీన్ అహ్మద్ అన్సారీ. ఈ చిన్న లైబ్రరీ సభకు సుప్రీంకోర్టు న్యాయమూర్తి వంటి ఉన్నత వ్యక్తి పనిగట్టుకొని రావడంలోనే స్వర్గీయ అన్సారీ గొప్పతనం, మంచితనం వ్యక్తమౌతున్నాయి. సభను హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎంఎస్‌రావు అధ్యక్షించారు. ఈ ఇద్దరు న్యాయమూర్తుల చొరవ వల్ల ఈ సభలోనే లైబ్రరీ అభివృద్ధికి 27 వేల రూపాయల విరాళాలు వాగ్దానాల రూపంలో వసూలైనాయి. ఎం.ఎస్‌రావుగారు మాట్లాడుతూ జస్టిస్ అన్సారీగారి పేరు వినని వారు జిల్లాలో ఎవరూ వుండరు. న్యాయవాదిగా, రాజకీయ నాయకునిగా అన్ని వర్గాల మన్ననలు పొందిన అరుదైన వ్యక్తి అన్సారీ అన్నారాయన. ఖాజీ కుటుంబానికి చెందిన వారైనా ఎప్పుడూ ఒక వర్గానికి పరిమితం కాని విషయం మనకు ఆదర్శం కావాలి అంటూ, తాను ప్రాక్టీస్ చేసే సమయంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా

> **అన్సారీ సభలో ఆసక్తిదాయక చురకలు!**

పనిచేస్తుండిన అన్సారీ గారు తనను అభిమానించి, ఆదరించిన విషయాలు గుర్తుకు తెచ్చుకున్నారు. అన్సారీ గారి రాజకీయ జీవితం గురించి చెబుతూ ఆయనకు రాజకీయాల్లో వున్నా ధనార్జన తెలియదు; కాని నేటి తరంలో ఆ విలువలు అడుగంటాయి. అని చురక వేస్తూ జడ్జిగా ఇంతకన్నా లోతుగా మాట్లాడ లేనన్నారాయన. నిస్వార్థ సేవ చేసే ఎవరినైనా ప్రజలు అభిమానిస్తారని చెప్పి ముగించారు. రాజకీయాలపై రావుగారు చేసిన వ్యాఖ్య ఎమ్మెల్యే జెకె రెడ్డి గారిని చురుక్కు మన్పించి నట్లుంది. "ప్రతి నిజాయితీ వున్నవారికి రాజకీయాలలో అవకాశాలు తక్కువ; డబ్బున్న వారు, దౌర్జన్యం చేసే వారు రౌడీలకే ప్రోత్సాహం ఎక్కువ అని సమాధానం ఇచ్చారు జెకె. మరలా మైకందుకున్న జడ్జి రాజకీయాలకు ధనార్జనకు అవినాభావ సంబంధం పోతే మంచి రోజులు వస్తాయని ఎమ్మెల్యేగారు కూడా చెబుతున్నారు కాబట్టి ఆ రోజులు రావాలని కోరుకుందామని ముక్తాయింపు ఇచ్చేశారు.

జిల్లా కలెక్టర్ ఎం. సాంబశివరావు జస్టిస్ అన్సారీ గారిని మత సమైక్యతకు ప్రతీకగా అభివర్ణించారు. జిల్లా జడ్జి మహమ్మద్ ఇస్మాయిల్ తన ఉర్దూ ప్రసంగంలో పుస్తకాల మీద యువతరం దృష్టి నిలపడం లేదని పార్కులోని లైబ్రరీకి ఉర్దూ పత్రిక తెప్పించమని కోరారు.



జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ బద్దెపూడి వెంగోపాల రెడ్డి కుమారుడు ... కామాక్షి ఫైనాన్స్ భాగస్తుడు చెరుకుపల్లి పిచ్చిరెడ్డి కుమార్తె మమత వీరి వివాహం 23 తేది నెల్లూరులో జరిగింది.

ముఖ్య అతిథిగా విచ్చేసిన రచయిత, కవి కూడా అయిన సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్. మోహన్ గారి ఆసక్తిదాయక ప్రసంగంలో అక్కడక్కడా తెలుగు భాష కూడా వాడారు. వేదిక మీద వున్న ప్రతి వుపన్యాసకుడు చిన్న పనికి ఢిల్లీ నుండి నేను శ్రమపడి వచ్చినట్లు చెబుతున్నారు. ఇటువంటి మంచి పనికి ఏ జడ్జి అయినా వచ్చి తీరుతాడు. ఒకప్పుడు మదరాసు ప్రెసిడెన్సీ లో వున్న నెల్లూరుకు విశిష్ట చరిత్ర వుంది. ఆంధ్ర ప్రదేశ్‌లోని రాజకీయాలకు ఇప్పటికీ నెల్లూరే వూపిరి. శ్రేష్ఠమైన బియ్యంతో మదరాసీయుల కడుపు నింపుతున్న కన్నతల్లి నెల్లూరు. పొట్టి శ్రీరాములు వంటిఎందరో మహనీయులు జస్టిస్ అన్సారీ వంటి అభ్యుదయ వాదులకు జన్మనిచ్చిన నెల్లూరు కీర్తి ఆచంద్ర తారార్కం మన్నారాయన. విజ్ఞానం పుస్తకాల్లో లేదు. స్కూళ్లలో లేదు. అది ఒక అంతులేని సాగరం. దానిని మథించిన వారే అత్యున్నత స్థానాల్ని చేరుతారు; ప్రతిభా పుష్పాలు వెదజల్లుతారని తనలోని 'కవి' హృదయాన్ని జస్టిస్ ఆవిష్కరించారు. పిల్లల కోసం ఎక్కడాలేని విధంగా మునిసిపాలిటీ లైబ్రరీ పెట్టడం అరుదైన విషయం. ఈ మంచి పని వల్ల జస్టిస్ అన్సారీ గ్రంథాలయంలో కాలిడిన ప్రతి ఒక్కరూ ఆయనను గుర్తుకు తెచ్చుకో గలరన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. తన వంతు విరాళంగా గ్రంథాలయ నిర్వహణకు అవసరమైన పుస్తకాలను

... తరువ 8వ పేజిలో


FECILITIES :

SWIMMING POOL

AIRCONDITIONED GYM

STEAM BATH

SOUNA BATH

MASAZ PARLOUR

RESTAURANT (FAST FOODS)

FIRST OF ITS KIND IN NELLORE

Opening on 3-7-1994



Our Guests :
Sri. Vemareddy Ramachandra Reddy
Sri. Naidu Dasaradharami Reddy
Sri, B. Chidambaram

The Club

Opp. Reddy & Reddy Gas Co.,
(Near C.V. Raman School)
Tekkemitta, Nellore - 524 003.


Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. OFFSET Printing at Nayagara Paper Products (India) Ltd.